అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 23 మే 2025 పేజీలు : 04

# మా విజయాలు మీరిచ్చినవే..కార్యకర్తలను మరువం

- జిల్లా మహానాడులో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ - సిఎం చంద్రబాబు చెప్పేదే చేస్తారు..చేసేదే చెప్తారు

- 11 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడి..10 లక్షల ఉద్యోగాలకు రూపకల్పన - నగరాభివృద్ధికి సహకరించాలని మంత్రి పయ్యావులను కోరిన దగ్గుపాటి




తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం , మహానాడులో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 ఎమ్మెల్యే స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయానికి ప్రధాన కారణం కార్యకర్తలేనని వారిని ఎప్పటికీ మరువలేమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా మహానాడు కార్యక్రమంలో ఆయన తోటి ఎమ్మెల్యేలు, ఎంపి, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైసిపి అధికారంలో వున్న సమయంలో టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని అప్పుడు టిడిపి పనైపోయిందని ప్రచారం చేశారన్నారు. కానీ ఎన్టీఆర్ స్థాపించిన ఆ పార్టీని ఎవరూ కదిలించలేరని కార్యకర్తలంతా ఎంతో కసిగా పని చేయడం వల్ల 164 స్థానాల్లో విజయం దక్కిందన్నారు. ఈ విజయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో వుందని గుర్తు చేశారు. సిఎం చంద్రబాబు ఏదైతే చేయగలుగుతారో అదే చెప్తారని చెప్పింది ఖచ్చితంగా చేసి తీరుతారని దగ్గుపాటి అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలతో కీలకమైన హామీలు నెరవేర్చారన్నారు. మెగా డిఎస్సి, అన్న క్యాంటీన్లు, ఫించన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. వచ్చే నెల నుండి అన్నదాత సుఖీభవ, అమ్మకు వందనం కింద రైతులకు, విద్యార్థులకు సాయం అందుతుందన్నారు. ఆగష్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా అమలవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ వల్ల 11 నెలల్లో 7 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళికలు చేశారన్నారు. అప్పట్లో కియా సంస్థను తీసుకుని రావడం వల్ల 30 వేల మంది యువతకు ఉద్యోగాలు దక్కాయన్నారు. జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వున్నారని ఆయన సహకారంతో జిల్లా అభివృద్ధి జరుగుతోందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి గతం కంటే రెట్టింపు స్థాయిలో నీరు తీసుకునేలా చేస్తున్నారన్నారు. అలాగే పేరూరు, బిటిపి ప్రాజెక్టులకు కూడా నీరందించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కూడేరులో ఎయిర్ పోర్టుకు భూసేకరణ కూడా జరుగుతోందన్నారు. అనంతపురం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు వచ్చేలా చూడాలని మహానాడు వేదికగా మంత్రి పయ్యావులను కోరారు. త్వరలోనే డంపింగ్ యార్డులో చెత్త క్లియర్ చేసి దానిని మరొక చోటుకు మారుస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.



హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు



మహానాడులో పాల్గొన్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు, నాయకులు



















# ఐకమత్యంతో నడుద్దాం...స్థానిక సంస్థల్లో ఏకపక్ష విజయం సాధిద్దాం

- పార్టీ శ్రేణులకు పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపు



మాట్లాడుతున్న పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు

**అనంతపురం కలెక్టరేట్, 22 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సభ్యులు ఐకమత్యంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుందామని పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. అనంతపురం ఏంవైఆర్ ఫంక్షన్ హాలులో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా మహానాడులో ఆయన మాట్లాడారు. ప్రతి చోటా అసంతృప్తి, భేదాభిప్రాయాలు వున్నట్లే పార్టీలోనూ చిన్నచిన్న అభిప్రాయభేదాలు సర్వ సాధారణమన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటానికి మంత్రినారాలోకేష్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేశారన్నారు. పెద్దపెద్ద కంపెనీలను ఆకర్షించి రాష్ట్రంలో విరివిగా పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి ఇరువురు తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రం కోసం వారుచేస్తున్న శ్రమకు గుర్తింపుగా మనం కూడా పార్టీ బలోపేతానికి ఐకమత్యంతో ముందుకు నడవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో విజయభేరి మ్రోగించాలన్నారు. రాయలసీమ జిల్లాలకు అతి ముఖ్యమైన హంద్రీనీవా ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎన్నో వాటికి నిధులు సకాలంలో అందించే గురుతర బాధ్యత చేపట్టిన మంత్రి హంద్రీనీవాకు నిధుల కేటాయింపులో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రాజెక్టులో అంతర్భాగమైన బిటిపి, పేరూరు, 36సీ ప్యాకేజీ పనులు పూర్తి చేయగలిగితే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. వైకాపా ఆగడాలను, అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొని పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తోడ్పడిన వారి శ్రమకు తప్పక తగిన గుర్తింపు వుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# మీకు రెడ్ బుక్ ఉంటే మాకు అంబేద్కర్ రాజ్యాంగం ఉంది

- పబ్లిసిటీ కోసం ప్రథమ పౌరుల ఛాంబర్‌లో దౌర్జన్యమా



గోరంట్ల మాధవ్‌తో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న సాకే చంద్ర

**అనంతపురం సిటీ, మే 22 ప్రభాతవార్త**

టిడిపి నేతలు తమకు రెడ్ బుక్ రాజ్యాంగం ఉంది.. తాము ఏం చేసినా ఎవరూ ఏమి చేయలేరన్న భావనతో ఉన్నారని, మీకు రెడ్‌బుక్ రాజ్యాంగం ఉంటే తమకున్న అంబేద్కర్ రాజ్యాంగంతో మీపై పోరాడుతామని వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర హెచ్చరించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ ఛాంబర్, నగర మేయర్ మహ్మద్ వసీం ఛ్వాంబర్‌లలో టిడిపి ఎమ్మెల్యేలు, నేతలు వేరువేరుగా వెళ్లి దౌర్జన్యం చేయడంపై మాజీ ఎంపి గోరంట్ల మ ఆధవ్‌తో కలిసి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జడ్పి ఛైర్మన్ ఛాంబర్‌లో దౌర్జన్యంగా ప్రవేశించిన ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజులతోపాటు మేయర్ ఛాంబర్‌లో దౌర్జన్యంగా ప్రవేశించిన టిడిపి నేతలు లక్ష్మినరసింహా, సరిపూటి శ్రీకాంత్, నారాయణస్వామి, నాగార్జునలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పపేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాదవ్ మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి ఛైర్మన్ ఛాంబర్‌లోకి ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ఎంఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్‌లు వెళ్లి జడ్పి ఛైర్మన్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని విమర్శించారు. అదే విధంగా జడ్పి సిఇఓను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరిస్తూ జిల్లా సర్వ సభ్య సమావేశాన్ని ఆటంక పరిచేలా గందరగోళం సృష్టించారని విమర్శించారు. జడ్పి ఛైర్మన్ తన ఛాంబర్‌లో తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మిగతా 3 లో...

# వైసీపీ హయాంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు

- గత ఐదేళ్లలో పది లక్షల కోట్లు అప్పులు చేశారు - మీరు చేసిన అప్పులు కట్టి ఇప్పుడు కేంద్ర పథకాలను కొనసాగిస్తున్నాం - చంద్రబాబు అప్పులు చేస్తున్నారని ఎలా మాట్లాడుతారు. - వైయస్ జగన్ కు ఎక్కడో భయం పట్టుకుంది - వై ఎస్ జగన్ పై మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, మే 22, ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎక్కడో భయం పట్టుకుందని, వైఎస్ జగన్ మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు సలహాలు ఇస్తారు అనుకుంటే ప్రభుత్వంపై ఆరోపణలు చేసేందుకే సరిపోతుంది.రాష్ట్రంలో వైసిపి పాలనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక విధ్వంశానికి పాల్పడ్డారని, వైసీపీ పాలన చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకే ఇప్పుడు అప్పులు చేస్తున్నామని, ఏడాది పాలనలో చంద్రబాబు ఎంతో అప్పులు చేశారని ఎలా చెబుతారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. అప్పులు కట్టలేక వైసీపీ పాలనలో కేంద్ర పథకాలను నిరుపూదల చేస్తే ఆ అప్పులన్నీ ఇప్పుడు చెల్లించి ఎన్నో కేంద్ర పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గురువారం అనంతపురంలో జరిగిన మీడియా సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన పలు ఆరోపణలపై స్పందించారు. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి తన అస్తిత్వం కాపాడుకోవడానికి ఉన్నవి లేనివి చెబుతున్నాడు అని, అమరావతిపై విషం చిమ్మడానికి, అభివృద్ధి ని అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు అని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కూటమి పాలనలో లిక్కర్ పాలసీ అక్రమం అని వై ఎస్ అంటున్నారు.ఇవాళ ఉన్నది మీ నాన్న( వై ఎస్ రాజశేఖర రెడ్డి) హయాం లో ఉన్నదే అని,అప్పుడు స్కాం కనిపించడం లేదా అని మంత్రి కేశవ్ నిలదీశారు. వైసిపి పాలన లో గ్రామ స్థాయి నుంచి తాడేపల్లి వరకు ప్రజలు కప్పం కట్టారు అని ఆయన ఆరోపించారు. వైసీపీ పాలనలో చేసిన రివర్స్ టెండరింగ్ తో ఇప్పుడు పోలవరం ఖర్చు మిగతా 3 లో...

# కోలాహలంగా హనుమాన్ శోభాయాత్ర

## తరలివచ్చిన వేలాదిమంది భక్తులు




ర్యాలీలో శ్రీ హనుమాన్ , బైక్ ర్యాలీ లో వేలాదిమంది

**హిందూపురం మే 22 ప్రభాతవార్త**

హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం శోభాయాత్ర కోలాహలంగాజరిగింది. ప్రసిద్ధి చెందిన సూగూరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం ప్రదర్శన ప్రారంభమైంది. హనుమాన్ భారీ విగ్రహం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలువగా, రజత అశ్వాలతో కూడిన వెండిరథంపై శ్రీ సీతారాములు ఊరేగింపుగా వెంట వున్నారు. ప్రదర్శనలో జై శ్రీరామ్ అనే డీజే పాటలకు యువకులు కేరింతలు కొడుతూ చిందేశారు. వేలాదిమంది కాషాయ జండాలను చేతబూని పాల్గొన్నారు. బెంగళూరు రోడ్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ చౌక్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా రైల్వే రోడ్డు, అండర్ బ్రిడ్జ్ సమీపంలోని రాజీవ్ గాంధీ సర్కిల్‌నుంచి మోడల్‌కాలనీకి ప్రదర్శన కొనసాగింది. వివిధరాజకీయపార్టీలకు చెందిన మున్సిపల్ ఛైర్మన్ రమేష్, మాజీ ఛైర్మన్ విద్యాసాగర్, వైటిపి శ్రీనివాసులు, చారుకీర్తి, రమేష్‌రెడ్డి, మేడి కుర్తి హరి, వైసీ చంద్రశేఖర్, రాయల్ గోపాల్, ఆకుల ఉమేష్, నిమ్మకాయల రాము, చక్రి, అమర్నాథ్, ప్రెస్ వెంకటేష్, సురువు రామాంజనేయులు, బేకరీ జనార్ధన్, శివశంకర్, దుర్గా నవీన్, నాని, వెంకటేష్ రెడ్డి నారాయణస్వామి, చౌడేష్, వేలాదిమంది హిందువులు ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు. మోడల్ కాలనీలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వరకు ర్యాలీ కొనసాగింది. తదుపరి భక్తులకు అన్న ప్రసాదం అందచేశారు.




ఛైర్మన్ రమేష్, ఉమేష్ తదితరులు , హాజరైన సమితి ప్రతినిధులు

# మేయర్ ఛాంబర్ లో దౌర్జన్యంగా ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకోండి

-ఎస్పీని కోరిక మేయర్,డిప్యూటీ మేయర్ - పరాకాష్టకు చేరిన టీడీపీ నేతల దౌర్జన్యాలు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.మేయర్ మహమ్మద్ వసీం



విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం సిటీ మే 22 ప్రభాతవార్త**

అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో అక్రమంగా ప్రవేశించిన టీడీపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య డిమాండ్ చేశారు.మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య వైసీపీ నేతలతో కలిసి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంకు వెళ్లి ఎస్పీ జగదీష్ ను కలిసి మేయర్ ఛాంబర్ ఘటనను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.తాను పరిశీలిస్తానని అడిషనల్ ఎస్పీకి పిర్యాదు చేయాలని ఎస్పీ సూచించడంతో అడిషనల్ ఎస్పీ రమణ మూర్తికి కలిసి టీడీపీ నేతలు లక్ష్మీనరసింహ,సరిపుటి శ్రీకాంత్,నారాయణ స్వామి,నాగార్జున తదితరులపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం కంటే మిగతా 3 లో...

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం


కళ్యాణోత్సవం దృశ్యం

హిందూపురం మే 22 ప్రభాతవార్త

మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రుని కళ్యాణోత్సవం వేడుకలు గురువారం హిందూపురంలో వైభవంగా జరిగాయి. స్థానిక 32 వార్డులో శ్రీ సత్యసాయి నగర్ నందు వెలసిన పంచముఖ ఆంజనేయ మంజునాథ


సీతారాముల ఊరేగింపు

స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వాహకులు సురేష్, వెంకటేష్ తదితరులు నూతనంగా సీతారామలక్ష్మణ హనుమాన్ పంచలోహ విగ్రహాలను ఈసారి కొనుగోలు చేశారు. ఆలయం నిర్మించి రెండున్నర దశాబ్దాలకు పైగా కాగా తొలిసారి ఈ ఆలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అర్చకులు శ్రీరామ శర్మ, పవన్ కుమార్ నేతృత్వంలో రెండు రోజులుగా ప్రత్యేక హోమాలు, హనుమాన్, శ్రీ మంజునాథ మూలవిరాట్లకు పంచామృతాభిషేకాలు విశేషాలంకరణ చేశారు. కళ్యాణోత్సవం వేడుకలు అధ్యంతం ముద్ద మనోహరంగా జరిగాయి. మహిళలు తదితర భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం స్వామివార్ల విగ్రహాలతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు తదుపరి భక్తులకు అన్న సందర్భంగా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకటేష్, వినోద్, మహి, రవి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు

## నెలరోజులు యోగ తరగతులు

హిందూపురం టౌన్ మే 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో యోగాదినోత్సవం పురస్కరించుకొని 21 మే 2025 నుండి 21 జూన్ 2025 వరకు హిందూపురం పట్టణంలో యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

హిందూపురం టౌన్ మే 22 ప్రభాతవార్త


యోగా చేస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, కమిషనర్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్రాలో భాగంగా నేడు హిందూపురం పట్టణంలోని పాండురంగ నగర్ లో ఉన్న యోగా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దిన మాసోత్సవ ప్రారంభ వేడుకలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య దృష్ట్యా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నేటి నుండి అంతర్జాతీయ యోగా డే జూన్ 21 వరకు అందరూ తప్పకుండా యోగా చేయాలని పిలుపునిచ్చారు. యోగా అనేది ఆరోగ్య కరమైన శక్తిని ఆనందకరమైన అనుభూతినిచ్చేది, ఇది సులభమైన మరియు కష్టతరమైన శ్వాసప్రక్రియతో కూడుకున్నటువంటి ప్రక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడుతుంది. ఇందులో యోగాసనాలు, శ్వాసప్రక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము, ధ్యానము పొందు పరిచబడి ఉంటాయి. ప్రతి రోజు యోగా చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకుంటాయి అన్నారు. దీర్ఘకాలికమైన అనారోగ్యాల నుండి బయట పడుతారు. ఆతురత తగ్గి, ఓర్పు పెరిగి, కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా సెక్రటరీ బద్రీనారాయణ, జాయింట్ సెక్రటరీ, మహేంద్ర, బాలాజీ, పీడీ లోక్ నాథ్, మునిసిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండండి అండగా ఉంటాం

హిందూపురం టౌన్ మే 22 ప్రభాతవార్త


మాజీ సీఎం జగన్ తో దీపిక, లోకేష్ కుటుంబ సభ్యులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వేణురెడ్డి, సత్యసాయి జిల్లా బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు వాల్మీకి లోకేష్, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. లోకేష్ కుమారుడు అశ్విన్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందడం, ఆ సమయంలో లోకేష్ హిందూపురం సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్నాడు. బెయిల్ పై విడుదలైన అనంతరం జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా లోకేష్‌కుటుంబ సభ్యులతో జగన్ మాట్లాడుతూ అశ్విన్‌మృతి బాధాకరమని, అధైర్యపడకండి అండగా ఉంటామని కేసులకు భయపడవద్దని లోకేష్ కుటుంబ సభ్యులనుఓదార్చి భరోసా కల్పించారు. హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఏకష్టంవచ్చినా దీపికముందుండి చూసుకుంటారని కార్యకర్తలు ధైర్యంగా పార్టీ కోసం కృషి చేయాలని తెలిపారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం

గుత్తి, మే 22 ప్రభాతవార్త

గుత్తి రైల్వే డీజిల్ షెడ్డులో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిఎంఇ ప్రమోద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. మార్కెట్‌కు వెళ్ళినప్పుడు, క్యారీ బ్యాగ్, వాటర్ బాటిల్ వెంట తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్ర, అశోక్‌గౌడ, మనోజ్, విజయానంద్, తదితరులు పాల్గొన్నారు.


గేట్ మీటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

డి. హిరేహాళ్, మే 22, ( ప్రభాతవార్త)


సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దారు మునివేలు

పాలనాపరమైన నిబంధనలను అతిక్రమిస్తే చట్టప రమైన చర్యలు తప్పవని తహసి ల్దార్ మునివేలు వీఆర్వోలకు హెచ్చరికలు జారీ చేశారు. గురువా రం డి. హిరేహాళ్ మండల కేంద్రం లోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ డిప్యూటీ తహసిల్దార్ బసవకుమార్ తో కలిసి వీఆర్వోలతో రెవెన్యూ పాలనాపరమైన వివిధ సమస్యల పరిష్కారం పై సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 22 ఏ లో ఉన్న అన్నదాతల భూములకు సంబంధించి రైతుల దరఖాస్తు మేరకు నిబంధనలు పాటిస్తూ నివేదికలు తయారుచేసి తమకు అప్పగిస్తే ఆ ఫైళ్లను తాము పరిశీలించి ఉన్నతాధికారులకు పంపడం జరుగు తుందని తహసిల్దార్ వీఆర్వోలకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో రైతులు రబీలో సాగుచేసిన పంటలను సాగు పంటల వారీగా నమోదు చేయాలని( క్రాప్ బుకింగ్), ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలు నష్టపోతే నివేదికల తయారుచేసి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన వీఆర్వోలకు సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన బియ్యం కార్డులు ప్రభుత్వ నిబంధనల మేరకు మండల పరిధిలో కొత్త బియ్యం కార్డులు, మార్పులు, చేర్పులు, తొలగింపులు క్షుణ్ణంగా పరిశీలించి తగు జాగ్రత్తలు చేపట్టి లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని తహసిల్దార్ తెలిపారు. జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభిస్తున్న సందర్భంగా పాఠశాలల్లో చేరే విద్యార్థులకు అందుబాటులో ఉంటూ నేటివిటీ, కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాలతో పాటు వారికి అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను అర్హతల మేరకు మంజూరు చేస్తూ విద్యార్థులకు వెసులుబాటు కల్పించాలని ఆయన వీఆర్వోలను ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ఓబులేసు, జూనియర్ అసిస్టెంట్ వాల్మీకి మధు, వీఆర్వోలు ఎద్దుల రఘునాథ్, బాలాజీ నాయక్, శివరాజ్, వినయ్ రెడ్డి, జైపాల్, వరదరాజులు, నాగరాజు పాల్గొన్నారు.

## నవోదయలో యోగా శిక్షణా తరగతులను ప్రారంభించిన తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, మే 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో యోగా శిక్షణా తరగతులను తహశీల్దార్ సౌజన్యలక్ష్మి గురువారం ప్రారంభించారు. లేపాక్షిలో అంతర్జాతీయ యోగా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు కలెక్టర్ చేతన్ తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో తహశీల్దార్, యోగ గురువు శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో గురువారం ఉదయం యోగా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. దీర్ఘకాలిక రోగాల నుండి బయట పడవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగాభ్యాసాన్ని ఒక భాగంగా చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

గుత్తి, మే 22 ప్రభాతవార్త


స్వామివారికి పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లో గురువారం హనుమజ్జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా నవరూప అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. 108 కళశాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ ప్రమోద్, ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోట ప్రాంతంలో వెలసిన మరువు గుత్తి ఆంజనేయస్వామి ఆలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగరాజు, నాయకులు విజయభాస్కర్, సుధాకర్‌నాయుడు, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హనుమజ్జయంతి వేడుకలు జరిగాయి.

## హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

రెండు సెల్ ఫోన్లు వేట కొడవలి ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం

రాయదుర్గం రూరల్, మే 22 ప్రభాతవార్త

రాయదుర్గం మండలం కొంతనపల్లి గ్రామంలో ఈనెల 17వ తేదీన జరిగిన హత్య కేసులో ఇద్దరు నిండితలను పోలీసులు అరెస్ట్ చేసారు ఈ మేరకు గురువారం డిఎస్పి రవిబాబు సీఐ జయ నాయక సాయంత్రం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన 19 గ్రామానికి చెందిన వినోద్ అనే యువకుడిని అతికిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు వెల్లడించారు ఇదే గ్రామానికి చెందిన బోయ రమేష్ బోయ భీమ లింగ ఇద్దరు కలిసి ఈనెల 17వ తేదీన మద్యం తాపించి ఊరు బయటకు తీసుకెళ్లారు అనంతరం చింత చెట్టు సమీపంలో మెడకు ఉరితాడు బిగించి చంపేశారు అనంతరం వేటకుడవలతో తలను మన్యం నుంచి వేరుచేసి అత్యంత కిరాతకంగా హత్య చేశారు నిందితులైన రమేష్ భీమలింగ కుటుంబానికి చెందిన పలువురు మహిళల పట్లరమేష్ అసభ్యంగా ప్రవర్తించడం పట్ల అసత్య ప్రచారాలు చేస్తుండడంతో వినోద్ పై కక్ష పెంచుకొని హత్య చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు డిఎస్పి సీఐ వెల్లడించారు ఈరోజు అనగా మధ్యాహ్నం రాయదుర్గం మండలం చదరం గేట్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు పారిపోతుండగా పట్టుకొని వారి నుండి ఒక ద్విచక్ర వాహనం సెల్ఫోను తాడు కొడవలి స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు వారు వెల్లడించారు ఈ కేసును అతి త్వరలో చేదించినందుకు సీఐ జయ జయ నాయకతో పాటు సిబ్బందిని ఎస్పీ జగదీష్ అభినందించినట్లు డిఎస్పి వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్ సిబ్బంది భాస్కర్ నూర్ మల్లికార్జున సూరి కాసిం తదితరులు పాల్గొన్నారు.


నిందితుల అరెస్ట్ చూపుతున్న దృశ్యం

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

డి. హిరేహాళ్, మే 22, ( ప్రభాతవార్త)



హనుమజ్జయంతి సందర్భంగా మురడి ఆంజనేయ స్వామికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆయన సతీమణి కాలవ విజయలక్ష్మి ప్రత్యేక పూజలు చేయించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం హనుమజ్జయంతి సందర్భంగా డి. హిరేహాళ్ మండలం మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో


మురడి ఆంజనేయ స్వామికి పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే కాలవ దంపతులు

వేకువ జామునే ఆంజనేయస్వామి విగ్రహాన్ని శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామివారికి పూజలు చేపట్టారు. ఈ క్రమంలో ఆంజనేయ స్వామి వారికి ఆకుపూజ, తులసి హారాభిషేకం, పుష్పాభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. ఈ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ మురడి ఆంజనేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి అన్నదాతలు సుఖసంతోషాలతో ఆనందమయ జీవితాన్ని గడపాలని మురడి ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆయన వెంట మురడి ఎంపీటీసీ గంగాధర, ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, తెదేపా నాయకులు ఉన్నారు.

## అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, మే 22 ప్రభాతవార్త


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు శ్రీనివాసులు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని వారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ వాణి, చైర్మన్ సుగుణమ్మ, వేదపండితులు వారికి స్వాగతం పలికారు. అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందచేశారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

డి. హిరేహాళ్ మే 22, ( ప్రభాతవార్త )


ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న గంగాధర (32)

కర్ణాటక బళ్లారి జిల్లా సండూరు తాలూకా తుమటి గ్రామానికి చెందిన గంగాధర(32) అనంతపురం జిల్లా డి. హిరేహాళ్ మండలం హెచ్ సిద్దాపురం ఆంధ్ర కర్ణాటక సరిహద్దులో వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన అందించిన వివరాల మేరకు గురువారం మృతుడి తండ్రి గవిసిద్దేశ్వరగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. మృతుడు అవివాహితుడని వివాహం కాలేదన్న మనస్థాపంతో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తండ్రి ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని ఎస్ఐ సూచించారు. మృతుడు కర్ణాటక తోర్నకల్ సమీపంలోని జిందాల్ ఫ్యాక్టరీ నందు డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం చేస్తున్నాడని, ఇతను తన తల్లికి నెల రోజుల పాటు బెంగళూరు లో పని చేసుకోవడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయినాడని, కుటుంబ సభ్యులు తెలిపారని ఆయన చెప్పారు. మృతునికి ఫోన్ చేయగా పనిచేయకపోవడంతో, చుట్టుపక్కల వెతికినారని, తుమిటి గ్రామ శివారులో కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో గొర్రెల కాపరులు చూసి చెప్పగా, వారి కుటుంబ సభ్యులు చూసి చనిపోయిన వ్యక్తి తమ కుమారుడని నిర్ధారించారన్నారు. సుమారు 20 రోజుల క్రితం చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడని మృతుడు తండ్రి ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించి శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్సై చెప్పారు.

## రసాయనాలతో పండ్లను మాగపెడితే చర్యలు తప్పవ్...!

సత్య సాయి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర...!

ధర్మవరం, మే 22(ప్రభాతవార్త)


పండ్లమార్కెట్లో మామిడి పండ్లను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర

సత్యసాయిజిల్లాలో ఎవరైనా మామిడి, యాపిల్ ఇతర పండ్లను హానికర రసాయనాలతో మాగపెడితే చర్యలుతప్పవని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ధర్మవరంపట్టణంలో ఐదు మండీలను తనిఖీ చేసి వాటిలో సాంపిల్స్ తీసుకుని హైదరాబాద్ ల్యాబ్కు పంపామని రామచంద్ర తెలిపారు. పండ్లను రసాయనాలతో మాగపెడుతున్నట్టు తెలితే ఎఫ్ఎస్ఎస్ఐ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పం పుతామని ఆయన తెలిపారు.

## వైసీపీ లో బలిజలకు పట్టం

గోరంట్ల మండల వైసీపీ కన్వీనర్‌గా వెంకటేష్ రాయల్‌కు కన్ఫర్మ్

సామాజికవర్గ బలోపేతమే లక్ష్యంగా యువతకు పార్టీ పగ్గాలు.

గోరంట్ల, మే 22 ప్రభాతవార్త


మండల వైసీపీ కన్వీనర్‌గా ఎంపికైన వెంకటేష్

గోరంట్ల మండలంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న ఫలిజ సామాజిక వర్గంలో యువ రక్తానికి ప్రాధాన్యత ఇస్తూ గోరంట్ల మండలంలోని కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన బలిజ సంఘం నేత పగడాల వెంకటేష్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గా పగడాల వెంకటేష్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు, అలాగే తన ఎంపికకు రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్ కృషితోనే తనకు అవకాశం వచ్చిందని, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గా పగడాల వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడిన నూతన మండల కన్వీనర్ పగడాల వెంకటేష్ కి వైసీపీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## నారా చంద్రబాబునాయుడు, పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

-ఎండీయూ వ్యవస్థను రద్దు చేస్తూ నిర్ణయంపై ఎఫ్‌పీ షాపు డీలర్ల హర్షం

ఉరవకొండ, మే 22 ప్రభాతవార్త


ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఎఫ్‌పీ షాపుల డీలర్లు

రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇంటివద్దకే నిత్యవసర వస్తువులను పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఎండీయూ వ్యవస్థను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై మండల ఎఫ్‌పీ షాపు డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక కవితా హోటల్ కూడలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు వారు క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు డీలర్లు మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి ఎఫ్‌పీ షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల ఎఫ్‌పీ షాపులకు జీవం పోసినట్లు అయిందన్నారు. రాష్ట్రంలో ఎండీయూ వ్యవస్థ వచ్చిన తరువాత ఎఫ్‌పీ షాపులు నిస్తేజంగా మిగిలిపోయాయని అన్నారు. ప్రభుత్వం తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తామన్నారు.

## నేడు ఉరవకొండలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ బృందం పర్యటన

-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, మే 22 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏసీ) విజయవాడ బృందం శుక్రవారం ఉరవకొండలో పర్యటిస్తుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.ఉర్మిల్ దేవి, స్టేట్ ఎంఐఎస్ కన్సల్టెంట్ ఎ.శివనారాయణ, పీఎంయూ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పి.సందీప్‌తో కూడిన బృందం ఉరవకొండకు చేరుకొని క్షేత్రస్థాయిలో అమలవుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను తనిఖీ చేస్తారన్నారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తతో సంపద తయారీ కేంద్రం, ఇంటింటికీ చెత్త సేకరణపై తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ఇక్కడ అమలు జరుగుతున్న కార్యక్రమాలను పూర్తిగా అధ్యయనం చేసి పలు సలహాలు, సూచనలు అందజేస్తారన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శితోపాటు డీడబ్ల్యూఎస్‌సీ కన్సల్టెంట్లు, ఎంఆర్‌సీలు తప్పక హాజరు కావాలన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్2047 పై అవగాహన

బ్రహ్మ సముద్రం మే 22 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మండల కేంద్రం నందు మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిధిలో అధికారులకు స్వర్ణాంధ్ర విజన్ 2047 పై ఆన్లైన్ లో ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీరు వారి వారి డిపార్ట్మెంట్లలో అభివృద్ధి మరియు విధివిధానాలను ఆన్లైన్ లో పొందు పరిచేవిధంగా అవగాహనకల్పించడం జరిగింది.

## పలు వివాహ వేడుకలలో మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం మే 22 ప్రభాతవార్త


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం గ్రామంలో కోడిపల్లి శివప్ప, వీరేష్ ఆహ్వాన మేరకు గౌరవనీయులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు వివాహ వేడుకకు పలు గ్రామాలల్లో పెళ్లి వేడుకలకు మండల పార్టీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు హాజరై నూతన వధువరువులను ఆశీర్వదించారు జడ్పిటిసి ప్రభావతి, రైతు సంఘం అధ్యక్షుడు గౌడ్, మాజీఎంపీపీ మంజులవన్నూరుస్వామి, సంతే కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత , క్లస్టర్ ఇంచార్జ్‌లు ఓబులేష్, నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డే వెంకటేశులు, పరమేష్, డీలర్ క్రిష్ట, మాజీ ఎంపీటీసీ కించప్ప, సన్నప్పయ్య, మోహన్, మాజీ ఎంపీటీసీ తిప్పే స్వామి, బోయ వెంకటేష్, ఎర్రప్పదొడ్డి గోవింద, పెద్ద గోవిందా, నాగరాజు, సన్నప్ప, తిమ్మారెడ్డి, తిప్పేరుద్ర, రమేష్, కాంట్రాక్టర్ నాగప్ప,కర్రెన్న, మల్లికార్జున, శివమూర్తి, ఎర్ర కొండాపురం శివారెడ్డి, గుడిపల్లి కదరప్ప, వార్డ్ మెంబర్ శివ, బాలకృష్ణ, కేంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఈనెల 24న జరిగే మినీ మహానాడుకు కదలిరండి.

టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.

గోరంట్ల మే 22 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 24 వ తేదీన శనివారం పుట్టపర్తి జిల్లా కేంద్రం లో జరిగే మినీ మహానాడు కార్యక్రమం ను మండలం లోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాలను విజయ వంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి కోరారు, ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి ఉదయం 10.00 గంటలకు వాహనాల్లో ర్యాలీగా వెళ్ళడం జరిగింద న్నారు,ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపు ఇచ్చారు.

# భక్తి శ్రద్ధలతో హనుమజ్జయంతి వేడుకలు మార్మోగిన హనుమ నామస్మరణ

అనంతపురం వైద్యం మే 22 ప్రభాతవార్త

నగరంలో హనుమజ్జయంతి వేడుకలు గురువారం నగరంలో వైభవంగా జరిగాయి. హనుమ నామస్మరణ మార్మోగిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అన్ని చోట్లా అభిషేకాలు, అలంకార సేవలు, ఆకుపూజలు, అన్నదానాలు, గ్రామోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు హనుమంతుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీసెస్ నగర్లోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆకుపూజలు. 2025 వడల మాలతో, వివిధ రకాల పుష్పాలతో సాయిట్రస్టు వారు స్వామివారిని ప్రత్యేకించి అలంకరించారు. భక్తులు బారులు తీరి స్వామివారికి నీరాజనాలర్పించారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. విజయ్ కుమార్, రాఘవేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు. ద్వారకావిలాస్ వద్ద ఉన్న నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో భక్తబృందం పురుషోత్తమ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అలంకార సేవలు, అన్నదానం జరిపించారు. స్థానిక కోర్టురోడ్డులోని శ్రీవరదాంజనేయస్వామి దేవాలయంలో శ్రీహనుమజ్జయంతి మహోత్సవాలలో భాగంగా సువర్చల సమేత హనుమద్వ్రతము, పవమాన హోమం అంగరంగ వైభవంగా జరిగాయి. రెవెన్యూ కాలనీలోని వరదాంజనేయస్వామి గుడిలో హనుమజ్జయంతి వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. ఉదయం నుండి పోటెత్తిన భక్తులతో ఆలయం సందడిగా మారింది. అధ్యక్ష కార్యదర్శులు గోవర్ధనరెడ్డి. పీసీరామయ్య, చంద్రమోహనగుప్తా తదితరులు పాల్గొన్నారు. శివబాలయోగి ఆశ్రమంలో జూటూరు అరవింద్, రత్నగిరి దేవరాజ్ నేతృత్వంలో హను మజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తపోవనంలోని శివ శిబాబా మందిరంలో సుందర కాండ పారాయణం భక్తిశ్రద్ధ లతో జరిగింది. స్థానిక హౌసింగ్ బోర్డులోని శ్రీభక్తాంజనేయస్వామి ఏకశిలా విగ్రహ దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఆలయాలలో ప్రత్యేక పూజలు. అన్నదానం జరిగాయి. స్థానిక మారుతీనగర్ లోని అభయాంజనేయస్వామి దేవాలయం శాల్లో, ఐదోరోడ్డు, ఎర్రనేల కొట్టాల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం తదితర చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందనదారుడైన స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సాయంత్రం నగరోత్సవం ఘనంగా సాగింది. మల్లీశ్వరీ రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని చక్కులకు అన్నదానం చేశారు. కార్పొరేటర్ విసుత, మాజీ కార్పొరేటర్ అమర్ తదితరులు పాల్గొన్నారు.



హనుమజ్జయంతి సందర్భంగా పూజలు అందుకుంటున్న ఆంజనేయ స్వామి

# బదిలీలు 2025కు సంబంధించిన సీనియార్టీ, అసంబద్ధ సమస్యలను పరిష్కారించాలి

## - యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

అనంతపురం న్యూటౌన్, మే 22 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు 2025కు సంబంధించిన సీనియార్టీ, రీస్ట్రక్షర్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ డిఇఒ ప్రసాద్ బాబుకు వినతి పత్రం అందజేయడం జరిగిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్యలు తెలిజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రేట్2 ప్రధానోపాధ్యాయుల (ఎంఈఓ 1 మరియు ఎంఈఓ 2 )మేనేజ్మెంట్ల వారిగా (జడ్పీ/ గవర్నమెంట్/ మున్సిపల్) అడక్విసీ ప్రకటించిన తర్వాత గ్రేట్2 ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లను జరపాలని, అదేవిధంగా సీనియార్టీ జాబితాలోని అసంబద్దాలను తొలగించాలని, పాఠశాల సహాయకుల ప్రమోషన్ల నందు అన్ని కేటగిరీలలో సబ్జెక్టులలోను, మేనేజర్ మేనేజ్మెంట్ల వారిగా అడక్విసీ ప్రకటించిన తర్వాత సీనియారిటీ జాబితాలోని అసంబద్దాలను తొలగించి ప్రమోషన్స్‌ను ఇవ్వాలని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో రీస్ట్రక్షర్ జరిగిన తర్వాత కేటగిరీల వారీగా, మేనేజ్మెంట్ల వారిగా పాఠశాలలకు కేటాయించిన పోస్టుల వివరాలను అధికారికంగా విడుదల చేయాలని, ఉమ్మడి జిల్లాలో క్లియర్ వేకెన్సీ, 8 సంవత్సరాల వేకెన్సీ, రీస్ట్రక్షర్ వేకెన్సీ వివరాలను కేటగిరీల వారిగా మరియు మేనేజ్మెంట్ల వారిగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 19 ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాలలో (6 నుండి 8 తరగతి వరకు) నిబంధన మేరకు డిసెండింగ్ ఆర్డర్ (పాఠశాల రోల్ ప్రకారం) స్టాప్ పాటర్న్ పాటించాలని, ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్షియల్ ప్రకారము హిందీ/ ఇంగ్లీష్/ మ్యాథ్స్/ బయాలజీ /సోషల్ /ఫిజికల్ సైన్స్ /తెలుగు కేటాయించాలని, పాఠశాల సహాయకులు లేని చోట ఎస్జీటీలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య జిల్లా కార్యదర్శులు ప్రమీల సుబ్బరాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ సీనియర్ నాయకులు నాగేంద్ర కోటేశ్వరప్ప వివిధ మండలాల నాయకులు వెంకటేశ్వర నాయుడు, జాకీర్ హుస్సేన్, రమేష్, రామాంజనేయులు, అనిల్, శివ రుద్రప్ప, హేంద్రీ, ఓబులపతి, చితంబరరెడ్డి, వరలక్ష్మి, ప్రసన్న రాణి, సరస్వతి, సుధా, ఈశ్వరరెడ్డి, సురేంద్ర, రామంజి లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

# శ్రీ పాలపాటి దీన్నె లో హనుమాన్ జయంతి వేడుకలు

నల్లచెరువు మే 22 ప్రభాత వార్త. మండల పరిధిలోని శ్రీ పాలపాటి దీన్ని ఆంజనేయస్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ఈవో రవీంద్ర రాజు ఆలయ అర్చకులు రెడ్డప్ప దాస్ ధనుంజయ దాస్. ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి వేకువ జామున గంగాజల అభిషేకాలు గంధం కుంకుమ పాలాభిషేకం పంచామృత అభిషేకాలతో. తమలపాకులు తో ఆకు పూజలు ప్రత్యేక పుష్పాలుతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు అదేవిధంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం స్వామివారి ఉత్సవ విగ్రహం పల్లకీల తో గుడి ప్రాంగణం చుట్టూ ప్రాకారోత్సతో స్వామివారి సంకీర్తనలు కోలాటాలు భజన బృందం వారిచే ఊరేగించారు. అట్టహాసంగా భక్తులు తిలకించారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ పాలపాటి దీన్ని ఆంజనేయస్వామి.



ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భజన భక్త బృందం

# సేవ్ ఆర్డీటీపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం..

## - త్వరలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మే 22 ప్రభాతవార్త

ఆర్డీటీపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు తొలగి పోవాలంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని అఖిలపక్ష కమిటీ జేఏసీ కన్వీనర్ సాకే హరి పిలుపుని చ్చారు. గురువారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం ముందు అఖిలపక్ష కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటీ, సేవ్ అనంతపురం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..ఆర్డీటీ ఎప్‌సీఆర్ఏ రెన్యువల్ వెంటనే చేయాలని అందుకు జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలు గళం విప్పాలన్నారు. కూటమి నాయకులు స్పందించిన తీరు నామమాత్రంగా ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో చిత్తశుద్ధి కనపర్చాలన్నారు. లేదంటే మాత్రం ఆర్డీటీని కాపాడుకోవడానికి త్వరలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ జేఏసీ నాయకులు కేపీ రాజు, సుగామంచి శ్రీనివాసులు, పుట్లూరు ప్రభాకర్, రామకృష్ణ, ఆనంద్, రాకెట్ల సూర్య నారాయణ, నరేంద్ర, రామలింగ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సాకే హరి తదితరులు

# ఎస్సీకమిషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్, మే 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కేఎస్ జవహర్‌ను గురువారం కోవూరు పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అనంతపురం జిల్లాకు చెందిన నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్. రామచంద్ర, అనంతపురం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరిమెట్ల ఎల్లన్న, ఎస్సీ,ఎస్టీ, హెచ్ఎం, ఎంఈఓల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. గురుప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్. ఓబుళపతి, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నగేష్ పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

# జీవనోపాధిని కోల్పోతాం

## - తహశీల్దార్‌కు విన్నవించిన ఎండియూ ఆపరేటర్లు

పామిడి, మే 22 ప్రభాతవార్త

ఎండియూ వాహనాలను నిలిపివేస్తే మేమంతా జీవనోపాధిని కోల్పోయి మా కుటుంబాలన్నీ రోడ్డున పడుతాయని ఎండియూ వాహనాల ఆపరేటర్లు పేర్కొన్నారు. ఎండియూ ఆపరేటర్ల అగ్రిమెంట్ ప్రకారం మరో 20 నెలలు ఎండియూ వాహనాలను కొనసాగించి మాకు ఉద్యోగ భద్రతను కల్పించేలా చర్యలు చేపట్టాలంటూ గురువారం ఆపరేటర్లు తహశీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. జూన్ నుండి ఎండియూ వాహనాలను నిలిపి వేసి ప్రభుత్వ చౌకాదాన్యపు డిపోల ద్వారనే నిత్యవసర సరుకుల పంపిణీ చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించటం ద్వార మా జీవనోపాధి ప్రమాదకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎండియూ వాహనాల ఆపరేటర్ల సమస్యలపై స్పందించి వెంటనే ఎండియూ వాహనాల నిలిపి వేత నిర్ణయాన్ని ఉపసంహరించుకుని అగ్రిమెంట్ ప్రకారం 20 నెలల పాటు మమ్మల్ని తథావిధిగా కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎండియూ వాహనాల ఆపరేటర్లకు తహశీల్దార్ శ్రీధరమూర్తి హామి ఇచ్చారు.



.తహశీల్దార్ శ్రీధరమూర్తికి విన్నవిస్తున్న ఎండియూ ఆపరేటర్లు

# కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోండి

## - బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రహ్మణ్యం



ఎంపిడిఓతో మాట్లాడుతున్న బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రహ్మణ్యం



కుట్టు శిక్షణ మహిళలతో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

శింగనమల, మే 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ప్రభుత్వం మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించి శిక్షణ పూర్తి అయిన తర్వాత మిషన్‌ను ఉచితంగా అందజేస్తుందని అన్నారు. కుట్టు శిక్షణ కేంద్రంలో నెలకొన్న చిన్న చిన్న లోపాలను నిర్వహకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ భాస్కర్‌ను కలిసి కుట్టు శిక్షణ కేంద్రంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాహనాల వేలం -సిఐ సాయినాథ్

అనంతపురం కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త

అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో వున్న 18 ద్విచక్ర వాహనాలకు శుక్రవారం ఉదయం 10 గంటలకు స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు సిఐ సాయినాథ్ తెలిపారు. ఆసక్తి గలవారు 3 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలం ముగిసిన తర్వాత వేలం దక్కని వారికి వారి డిపాజిట్ మొత్తం 3 వేల రూపాయలను తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. కావునా మరిన్ని వివరాలకు కె.సాయినాథ్ (సిఐ) 9346010581, కె.ప్రసాద్ (ఎస్ఐ) 9346917088, ఎం.హనుమంతు (కానిస్టేబుల్) 9866084827లకు సంప్రదించాలని సిఐ తెలియచేశారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు - పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



దుర్గాంజనేయస్వామి



బి:దొడ్డి కయ్యలు ఆంజనేయస్వామి



మరువకొమ్మ ఆంజనేయస్వామి

శింగనమల, మే 22 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల వ్యాప్తంగా స్వామివారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బత్తినిపల్లిలో తాగునీటి ఇబ్బందులు - చేతిపంపులను ఆశ్రయిస్తున్న గ్రామస్తులు

ఓబుళదేవరచెరువు, మే 22, ప్రభాతవార్త :

మండలంలోని డబురువారిపల్లి పంచాయితీ మజరా బత్తినిపల్లిలో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం గ్రామానికి వెళ్లిన ప్రభాతవార్త విలేకరితో తాగునీటి కొరకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభాతవార్త దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో దాదాపు 200 దాకా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. రెండు బోర్ల ద్వారా గ్రామానికి నీటి సరఫరా జరుగుతోందని, ఒక బోరు 15 రోజుల క్రితం మరమ్మత్తులకు గురైందని, మరో పథకం ద్వారా వస్తున్న అరకొరా నీటితో కాలం గుడుపుతున్నామన్నారు. అయితే ఆ పథకం సైతం ఆరు రోజుల క్రితం చెడిపోయి ఒదన్నారు. దీంతో గ్రామంలో ఉన్న చేతి పంపుల ద్వారా వస్తున్న చాలీచాలని నీటిని తోడుకుని వాడుకుంటున్నామన్నారు. ప్రధానంగా ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామని వాటికి నీటిని అందించాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అసలే వేసవి కాలం కావడంతో బకెట్లుబకెట్లు నీటిని తాగుతున్నాయన్నారు. చేతి పంపులు కొడుతుంటే చేతులు నొప్పిపెడుతున్నాయన్నారు. వృద్ధులు పరిస్థితి మరీ దారుణంగా తయారైందన్నారు. పాలకులకు, అధికారులకు తెలిపినా పట్టించు కోలేదన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం తాగునీటికి అధిక ప్రధాన్యం ఇచ్చిందని ప్రజాప్రతినిధులు చెబు తున్నారేకాని అది ఆచరణలో లేదన్నారు. ఇప్పటికైనా ఆర్డబ్ల్యుఎస్ అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు చలపతి, గంగులప్ప, వెంకటరమణ, నరసింహులు, భాగ్యమ్మ, రమణమ్మ, నారాయణమ్మ, గంగులమ్మ, పార్వతి, సరస్వతి తదితరులు కోరారు.



చేతి పంపు వద్ద నీటి కోసం వేచిఉన్న గ్రామస్తులు

# హాస్టల్ అకౌంటెంట్ పై కేసు నమోదు

అనంతపురం వైద్యం మే 22 ప్రభాతవార్త మెడికల్ కళాశాల విద్యార్థినుల హాస్టల్ సోర్సింగ్ ఉద్యోగి ఓబులేశ్వరి హాస్టల్ మెస్ ఫీజులను తన వ్యక్తిగత ఖాతాకు మళ్ళించుకుని నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరసింహం ఆధ్వర్యంలో విచారణ బృందం తేల్చడంతో ఆయన ఆదేశాలతో గురువారం అనంతపురం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, హాస్టల్ వార్డెన్ డాక్టర్ సుచిత్ర తో కలిసి సదరు హాస్టల్ ఉద్యోగిపై రెండో పట్టణ పోలీస్ స్టేషన్ శ్రీకాంత్ యాదవ్ కు ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదులో భాగంగా సదరు ఉద్యోగి విద్యార్థినుల సొమ్ము దుర్వినియోగం చేసిందని దీనిపై పూర్తిస్థాయి పోలీస్ విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సిఐని ఆయన కోరారు.

# వివాహ వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.



వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

అనంతపురం వైద్యం మే 22 ప్రభాతవార్త

యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి అన్నారు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్ట్స్ కాలేజ్ లోని వివేకానంద యోగ కేంద్రంలో సభ్యులతో కలిసి ఆమె యోగ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జీవితంలో యోగాను భాగంగా చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి లాల్యా నాయక్, డా రామ్ కుమార్ , ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా పి. పద్మశ్రీ ,డి పి ఆర్ ఓ గురుస్వామి ,వివేకానంద యోగ కేంద్రం యోగ ఇన్స్ట్రక్టర్ ఆంజనేయులు , దివాకర్ ,డా లక్ష్మీనారాయణ , డె మో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సీపీ అనుభంద విభాగాల్లో పూల ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి చోటు

తలుపుల, మే 22,ప్రభాతవార్తః

వైయస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం మాడికవాండ్లపల్లికి చెందిన పూల ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి పార్టీ అనుభంద విభాగాల్లో చోటు దక్కినట్లు తెలిపారు .వైయస్సార్ సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ సెక్రటరీగా నియమించినట్లు తెలిపారు. పదవిచ్చిన జగన్ మోహన్‌రెడ్డికి,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు.



జగన్‌మోహన్‌రెడ్డితో దిగిన ఫొటో

# ఘనంగా హనుమజ్జయంతి



ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం



ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న బాణా నాగేశ్వర్ రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని కడపరోడ్డులో వెలసిన శ్రీయోగివేమన ఆశ్రమంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలను ఆశ్రమ నిర్వాహకులు విష్ణుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, వివిధ పుష్పాలతో అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా భజన, సుందరకాండ ప్రవచనం, హోమం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# నూతన ట్రాక్టర్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

కదిరి, మే 22 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీకి నూతనంగా మంజూరైన రెండు ట్రాక్టర్లను, 50 పుష్‌కట్ వాహనాలను కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్ గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా మాట్లాడుతూ.. కదిరి మున్సిపాలిటీలో పరిశుభ్రతలో భాగంగా రెండు ట్రాక్టర్లు, 50 పుష్‌కట్ వాహనాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మంజూరు చేయించాన్నారు. మున్సిపాలిటీలో పరిసరాలు, పరిశుభ్రత, పట్టణంలో సుందరీకరణ చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. మున్సిపాలిటీ ప్రజలు ఇందుకు సహకరించాలని ప్రతి ఒక్కరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నా లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు సుధారాణి, బాబయ్య, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



వాహనాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

యల్లనూరు, మే 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న శ్రీహనుమజ్జయంతి మహాసంప్రోక్షణ కుంభాభిషేకము మహోత్సవాల్లో ఘనంగా గురువారం ఉదయం ప్రాతఃకాలపూజ, స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, పట్టువస్త్ర సహిత విశేష అలంకరణ, శ్రీహనుమద్ హోమము, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాసంప్రోక్షణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

# వైసిపి మండల కన్వీనర్‌కు ఘన సన్మానం

ఓబుళదేవరచెరువు, మే 22, ప్రభాతవార్త : వైసిపి మండల కన్వీనర్‌గా ఎంపికైన కుసుమవారిపల్లికి చెందిన లక్ష్మీపతిరెడ్డిని ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద లక్ష్మీపతిరెడ్డికి పూలమాలలు, శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీపతిరెడ్డి మాట్లాడుతూ...వైసిపి అధిష్టానం తనపై ఉంచిన విశ్వాసాన్ని వొమ్ముచేయకుండా పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అందుబాటులో వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. అదేవిధంగా తన ఎంపికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల షామీర్‌బాష, కోళ్ల క్రిష్ణారెడ్డి, కుర్లి రంగారెడ్డి, చింత రామచంద్రారెడ్డి, ఇంద్రప్ప, మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు తొట్లి రంగారెడ్డి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపతిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

# ఉగ్రవాదుల స్థావరాలను తుడిచిపెట్టిన భారత జవాన్లకు జేజేలు



జేజేలు పలుకుతున్న దృశ్యం

అమడగూరు, మే 22 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదుల స్థావరాలను సమూలంగా తుడిచిపెట్టిన భారత వీరజవాన్లకు అమడుగూరు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా ప్రశాంతంగా జీవించడానికి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న వీర జవాన్లే కారణమన్నారు. వారి సేవలు అమోఘమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి వీరనారాయణ, హరినాయక్, సురేందర్‌రెడ్డి, ఎంపిడిఒ మునియప్ప, డిప్యూటి తహశీల్దార్, డాక్టర్ మున, బిజెపి సీనియర్ నాయకులు ఐ.రాము, రఘునాథరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఉత్తప్ప, రామయ్య, సచివాలయ సిబ్బంది, విశ్వహిందూ మహిళా అధ్యక్షురాలు లీలావతి, దేశాయి జయచంద్రారెడ్డి, రఘువీరారెడ్డి, రంగయ్య, భరత్, ఆశ వర్కర్లు, మండల సచివాలయం సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ

పెద్దవడుగూరు, మే 22 ప్రభాతవార్త

గ్రామాల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని దిమ్మగుడి, చిత్రచేడు గ్రామాల్లో ఎస్ఐ సిబ్బందితో కలిసి గురువారం పర్యటించి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న విషయాల కు గొడవలు పడరాదని, ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు వుంటాయన్నారు. అలాగే పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన తెలియచేశారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ ఆంజనేయులు

# ఉపాధి పనుల్లో యంత్రాలు ఉపయోగించలేదు

## - ఏపిడి జ్యోతి



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపిడి

ఓబుళదేవరచెరువు, మే 22, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వెంకటాపురం పంచాయితీ పరిధిలో చేపట్టిన ఉపాధి పనుల్లో యంత్రాలు ఉపయోగించలేదని తమ విచారణలో స్పష్టమైందని జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపిడి మాట్లాడుతూ....వెంటాపురం పంచాయితీలోని ఫారం పాండ్ పనుల్లో యంత్రాలు ఉపయోగించినట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం ఫారం పాండ్‌ను ఎంపీడిఓ రాబర్ట్ విల్సన్, ఏపిఓ మంజుల, ఈసి షెక్షావలిలతో కలసి పరిశీలించామన్నారు. అయితే ఫారం పాండ్ వద్ద కూలీలు పనిచేస్తున్నారన్నారు. ఇదే విషయంపై కూలీలతో స్టేట్‌మెంట్ తీసుకున్నామని మొదటి నుండి ఇక్కడ ఫారం పాండ్‌ను పనులు చేస్తున్నామని స్పష్టం చేశామన్నారు. ఈ సమావేశంలో ఏపిడి అసిస్టెంట్ మనోహర్, టిఏలు సాయినాథరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, ఆంజనేయులు, ఈశ్వర్‌రెడ్డి, జయరామ్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.



04ATP22_04ATP22.qxd 22-05-2025 PM 10:27 Page 1



# పార్టీ జెండా మోసిన ఏ ఒక్కరికి అన్యాయం జరగదు

**- ఇది మీరిచ్చిన విజయం.. మీ కోసమే పని చేస్తాను - పరిటాల రవి స్ఫూర్తితో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేసుకుందాం - మినీ మహానాడు వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు - తిరుమల దేవర దేవస్థానం వద్ద రాప్తాడు మినీ మహానాడు - వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు.. అంతటా పసుపుమయం - పలు కీలక తీర్మానాలకు ఆమోదం.. సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం**



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత



టిడిపి జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



ఎన్టీఆర్, పరిటాల రవీంద్రల చిత్ర పటాలకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రామగిరి, మే 22 ప్రభాతవార్త

పసుపు జెండా మోసి.. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ మినీ మహానా డు కార్యక్రమం రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం వద్ద ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, అబ్జర్వర్ కృష్ణమ్మ, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, వివిధ విభాగాల నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా తిరుమల దేవర, ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు హాజరయ్యారు. అక్కడ పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన తర్వాత మహానాడుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడు తూ.. తాను ఈ విధంగా వేదిక మీద మాట్లాడుతున్నానంటే దానికి కారణం ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఆరోజు పరిటాల రవీంద్రని ఎన్టీఆర్ పార్టీలోకి ఆహ్వానిం చారని.. ఆ తర్వాత ఇక్కడ పార్టీని రవి ఎంతో బలంగా మార్చారన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇవ్వకూడదని కొందరు అడ్డుపడినా ఎన్టీఆర్ పరిటాల రవికి మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఆ తర్వాత నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా.. ఐదేళ్ల పాటు మంత్రి గా అవకాశం వచ్చింది ముఖ్యమంత్రి చంద్ర బాబు వలనేనన్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడ్డా రన్నా రు. వైసీపీ ఎన్ని కష్టాలకు గురి చేసినా, కేసులు పెట్టినా బెదరకుండా పార్టీలో పని చేశారన్నారు. వారి కష్టం వలన నాకు భారీ మెజార్టీ వచ్చింద న్నారు. నా గెలుపు కోసం పని చేసిన ఏ ఒక్క నాయకుడు, కార్యకర్తలను మరవనన్నారు. ఇప్పటికే కొంత మందికి వివిధ రూపాల్లో న్యాయం జరిగిం దని.. ఇంకా మిగిలిన వారికి కూడా ఈ నాలుగేళ్లలో కచ్చితంగా న్యాయం చేస్తానన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న విషయాల్ని మనసులో పెట్టుకో వద్దని.. అంతా సమిష్టిగా పని చేయాలన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయం అని.. మీ కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దుర్మార్గాలు అన్నీ ఇన్నీకావని.. మన అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే మహిళా కార్యకర్తలతో సహా అంతా రోడ్డెక్కారన్నారు. చివరకు ప్రాణ త్యాగలకైనా సిద్ధంగా నిలిచారన్నారు. ఇటు తోపు బ్రదర్స్ వలన మన కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డార న్నారు. వారు చేసిన దౌర్జన్యాలను ఎదుర్కొని నిలిచామన్నారు. అయితే మరో ఏడాదిలోపు స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తాయని.. ఆ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి చేయాలన్నారు. ఆరోజు పరిటాల రవీంద్ర జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేశారని.. అదే స్ఫూర్తితో మనం కూడా ఏకగ్రీవం దిశగా పని చేయాలని సూచించారు....

**రాప్తాడులో మళ్లీ అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తోంది :**

గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం అన్నది మచ్చుకైనా కనిపించలేదన్నారు. పైగా వచ్చిన పరిశ్రమలు వెళ్లగొట్టి.. భూములు కాజేస్తూ.. పాలన సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ఒక నెలకు 47వేల 186మందికి, సుమారుగా 21 కోట్ల 9లక్ష రూపాయలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు ద్వారా 42 కిలోమీటర్లు సి.సి.రోడ్లు నిర్మాణాం, 108 కిలోమీటర్లు బి.టి.రోడ్లు నిర్మాణాం మొత్తం వంద కోట్ల వరకు ఖర్చు చేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ కింద ఇంతవరకు 269 లబ్దిదారులకు గాను 2 కోట్ల 60 లక్షలు పంపిణి చేశామని.. ఎల్ఓసీ కింద ముగ్గురికి 11 లక్షల 25 వేలు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్బన్ సిటీ, తోపుదుర్తి, గొరిదిండ్ల, ముత్తవకుంట్ల గ్రామాలలో 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం, వందల సంఖ్యలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, గోకులం షెడ్స్, డ్రిప్ స్ప్రింక్లర్లు 10ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు వచ్చేలా చేశామన్నారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. మొదటి సంతకమే మెగా డీఎస్సీ పైన పెట్టారు. 16 వేలకు పైగా టీచర్ పోస్టులు, రాష్ట్రంలో 200 అన్న క్యాంటీన్లు, ప్రజల ఆస్తిని కాజేసే విధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేశామన్నారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సాయం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా.. అందరికీ అమ్మకు వందనం కింద 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. దీంతో పాటు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలైన జీడిపల్లి పేరూరు ప్రాజెక్టు, అనంతపురం రూరల్ పరిధిలోని నడిమివంకకు రక్షణ గోడ, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలలో తహశీల్దార్, హౌసింగ్ నిర్మాణంలో రాక్రీట్ సంస్థ పేరుతో మాజీ ఎమ్మెల్యే తోపు చేసిన అక్రమాలపై విచారణ వేగవంతం, కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు రామగిరి బంగారు గనులను తెరిపించడం, జాకీ పరిశ్రమ వంటి 22అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మాణాలను ఆమోదించారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు..

**పరిటాల రవి స్ఫూర్తితో పని చేయండి.. : అధ్యక్షుడు, అబ్జర్వర్**

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పేరు చెబితే ఎక్కడైనా గుర్తొచ్చేది పరిటాల రవీంద్ర పేరు అని.. ఆయన ఒక బ్రాండ్గా మారారని హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ కృష్ణమ్మ అన్నారు. ఆయన ఏవిధంగా ఆ రోజు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని నిలబడ్డారో.. మనం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మినీ మహానాడు అంటేనే మనకు ఒక పండుగ లాంటిదని.. ఈ పండుగ వాతావరణంలోనే మనం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్లో అమలు చేసే విధంగా పని చేయాలని సూచించారు. భవిష్యత్ వైసీపీ నుంచి రాష్ట్రానికి శాశ్వతంగా విముక్తి కల్పించే దిశగా కార్యకర్తలు పని చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం గురించే ఆలోచిస్తున్నారని వారు స్పష్టం చేశారు.

## దారిలో గండం..దాటితే దండమే..!



చందన రోడ్డు పక్కనే ఉన్న యాడికి కాలువ



యాడికి కాలువ వద్ద చందన రోడ్డుకు కరువైన రక్షణ గోడ

యాడికి(తాడిపత్రి), మే 22, ప్రభాతవార్తః ఏళ్ల తరబడి జనాన్ని ఏడిపించిన రాయలచెరువు-చందన రహదారి ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం వచ్చాక ఓ చక్కటి రూపు దిద్దుకుంది. రాయలచెరువు- దైవాల మడుగు మధ్యన దాదాపు రూ.9.30 కోట్లతో 5.3 కి.మీ. మేర నిర్మించిన ఎమ్డీఆర్ రహదారితో ప్రయాణీకులు, వాహనచోదకుల కష్టాలు తీరాయి. అయితే ఈ రహదారి కిందన వెళుతున్న యాడికి కాలువ వద్ద కల్వర్టుకు చెందిన రక్షణ గోడ రోడ్డుకు ఇరువైపులా రోడ్డు ఎత్తుకు సమానంగా మారిపోవడంతో చాలా ప్రమాదకరంగా మారింది. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా కాలువలో పడిపోవడం ఖాయమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్రవాహనాలు గాని, ఆటోలు గాని పక్కకు సర్దుకున్నప్పుడు అప్రమత్తంగా లేకపోతే అంతేసంగతులని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈ సమస్యను పరిష్కరించి పూర్తి స్థాయి భద్రతను కల్పించాలని ఈ రహదారి గుండా ప్రయాణించేవారు కోరుతున్నారు.

## విద్యుత్తు కార్మికునికి తీవ్రగాయాలు

యాడికి(తాడిపత్రి), మే22, ప్రభాతవార్తః విద్యుత్తు పనులు చేపడుతున్న గుత్తేదారుని నిర్లక్ష్యం కారణంగా ఓ విద్యుత్తు కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం యాడికిలో చోటు చేసుకుంది. కోనుప్పలపాడుకు చెందిన కార్మికులు యాడికి-బుగ్గ రోడ్డులో విద్యుత్తు లైను పనులు చేపడుతుండగా నబిరసూల్ అనే కార్మికుడు విద్యుత్తుఘతానికి గురై కిందపడటంతో తలకు తీవ్రగాయమైంది. కోనుప్పలపాడు ఫీడర్ ఎల్సీ తీసుకోవాల్సి ఉండగా గుత్తేదారుడు వేములపాడు ఫీడర్ ఎల్సీ తీసుకొని ఆ కార్మికునితో విద్యుత్తు లైను పనులు చేయిస్తుండటంతో విద్యుదఘాతానికి గురై కిందపడ్డాడు. దీంతో అతనికి తలకు రక్తగాయాలవడంతో పాటు నోటిలో నుంచి కూడా రక్తం వచ్చినట్లు ఆ గ్రామస్థులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించినట్లు ఏఈ విజయుడు తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు లక్ష్మిప్రసాద్కు గ్రీన్ జర్నలిస్ట్ అవార్డు

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**




అవార్డు అందుకుంటున్న దృశ్యం

అనంతపురం, మే 22, (ప్రభాతవార్త బ్యూరో)

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ఒక వైభవోపేత కార్యక్రమంలో అనంతపురం జిల్లా సీనియర్ జర్నలిస్టు ఆర్. లక్ష్మిప్రసాద్కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక బయోడైవర్సిటీ గ్రీన్ జర్నలిస్ట్ అవార్డును ప్రదానం చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లక్ష్మిప్రసాద్ అవార్డును అందుకున్నారూ.వ్యవసాయం, జీవవైవిద్యం, పర్యావరణ సంం˘క్షణ వంటి కీలక అంశాలపై లోతైన విశ్లేషణలతో కూడిన వార్తా కథనాలను అందించిన ఆర్. లక్ష్మిప్రసాద్ ప్రత్యేక చొరవతో సమాజంలో జీవవైవిద్యం పట్ల విస్తృత అవగాహనను కల్పించారు. ఆయన కథనాలు సమాచారాన్ని అందించడమే కాకుండా, పర్యావరణ సంరక్షణకు సంబంధించిన సమస్య లపై సమాజంలో లోతైన చర్చను రేకెత్తించాయి. ఈ అరుదైన గౌరవం ఆయన నిరంతర కృషి, అంకితభావం, సామాజిక బాధ్యతల పట్ల నిబద్ధతకు అద్దం పడుతుంది అని పలువురు సీనియర్ జర్నలిస్టులు, అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## హనుమజ్జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పూజల్లో పాల్గొన్న కలెక్టర్ కుటుంబసభ్యులు

అనంతపురం కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త

హనుమజ్జయంతి సందర్భంగా శ్రీఆంజనేయ స్వామికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం అనంతపురం సోముల దొడ్డి వద్దనున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి, ఆలయం 22వ వార్షికోత్సవం సందర్భం గా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రుద్రాభిషేకం, హనుమద్ హోమం, తదితర కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముందుగా పూర్ణాహుతి కార్యక్ర మంలో పాల్గొని, అనంతరం శ్రీఆం జనేయస్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనం తరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్ట ర్కు తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రప టాన్ని అందజేశారు. హోమాలను బెల్దోనా వేణుగోపాలశాస్త్రి ఆధ్వర్య ంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ప్రమోద్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు చెరుకు వేణుగోపాల్, బి.రమణ, మురళి, ప్రసాద్, శ్రీధర్, కుమార్, ఆలయ అర్చకులు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

**- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన దగ్గుపాటి**



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో జరి గిన హనుమజ్జయంతి వేడు కల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు పాల్గొన్నా రు. గురువారం ఉదయం నగం˘ంలోని 2వ రోడ్డు, కోర్టు రోడ్డులో వున్న శ్రీఅభయాంజనేయస్వామి దేవా లయాలకు వెళ్లారు. ఆలయ నిర్వాహకులు, పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచ నాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి నగర ప్రజలకు హనుమజ్జయంతి శుభాకాంక్షలు తెలియచేశారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలపై ఆంజనేయ స్వామి కృపా కటాక్షాలు వుండాలని ఆయన ఆకాంక్షించారు.

## గాంధీనగర్ లో హనుమాన్ జయంతి

బుక్కరాయసముద్రం మే 22 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని గాంధీనగర్లో హనుమాన్ జయంతి మహోత్సవం వేడుకలు గురువారం భక్తబృందం ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకం, కుంకుమ అర్చన,ఆకుపూజ,మహామంగళహారతి నిర్వహించారు.సాయింత్రం పల్లకి సేవకార్యక్రమంలో భాగంగా శ్రీ ఆంజనేయస్వామి ని కాలనిలో ఊరేగిం చారు. .కాలనివాసులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు పంపిణీచేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అర్చకులు ప్రకాష్,ఆచారి, నారాయణస్వామి, అంజి,శివ, వరికూటి కుళ్ళాయప్ప,డాక్టర్ రాజశేఖర్,నారాయణమ్మ, ఆంజనేయులు, అంజి,రాము, పెద్దన్న,వెంకటేష్ తదితిరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు

**- పేద ప్రజల కోసం పని చేయండి - అవినీతి అధికారులపై ఘాటైన వ్యాఖ్యలు - రైతన్నలను పట్టి పీడిస్తున్న ట్రాన్స్కో అధికారులు - జగనన్న కాలనీలో అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని ఆదేశించి ఆరు నెలలు అవుతున్నా...అధికారుల్లో ఉలుకు, పలుకు లేదు - 48 గంటల్లో నివేదిక ఇవ్వకుంటే కఠిన చర్యలు తప్పవు - అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



హాజరైన వివిధ శాఖల అధికారులు

కదిరి, మే 22 ప్రభాతవార్త

అవినీతి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ తన దైన శైలిలో చురకలంటించారు. మున్సిపాలిటీ, సబ్ రిజిస్ట్రార్; రెవెన్యూ కార్యాలయాల్లో దళారులదే రాజ్యమేలుతోందని, ఈ విధానానికి స్వస్థి పలకాలన్నారు. ఒక భూమి వ్యవహారంలో 12 లక్షల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని ఈ విషయంలో కమిషనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అన్నం పెట్టే రైతన్నలను నెలలపాటు కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. పేద వాడు అప్పులు చేసి ఇండ్లు కట్టుకోవాలన్నా విద్యుత్ కనెక్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఆ శాఖ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, ట్రాన్స్కో ఏఈని ఎమ్మెల్యే కందికుంట నిలదీశారు. జగనన్న కాలనీలో అవినీతి అక్రమాలపై విచారణ చేయమని ఆదేశించి ఆరు నెలలు అవుతున్నా అధికారుల్లో మాత్రం ఉలుకు పలుకు లేదని, 48 గంటల్లో నివేదికలు ఇవ్వకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదే తరుణంలో మండల స్థాయి అధికారులు కొంత మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధుల పట్ల ఉన్న శ్రద్ధ, విధుల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరిస్తూ డబ్బు మోజులో పడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కదిరి పట్టణంలో సర్వే నెంబర్ 206లో గత వైసిపి పాలనలో ఆ పార్టీ నేతలు కబ్జాలకు పాల్పడి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని ఈ విషయంలో గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించామని, అధికారంఒలకి రాగానే న్యాయపరంగా సమస్యలను తొలగించి రైతు బజారును ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా కుమ్మరవాండ్ల పల్లి సమీపంలో కమర్షియల్ ఏరియాలో అక్రమంగా షాదిమహాల్ నిర్మించారు. అయితే సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా జోనల్ మేనేజర్తో మాట్లాడటానికి వెనుకడుగు వేశారని, ఈ విషయంపై కలెక్టర్ కార్యాలయంలో తాను మాట్లాడానని గుర్తు చేశారు. కాగా అధికారులు తప్పుడు వ్యవహారలలో తలదూర్చకుండా అక్రమాలపై ఉక్కుపాదం మోపాల్సిన బాధ్యత ఉందన్నారు. టిడిపి నాయకులతో కలిసి ఏ అధికారి అయినా అవినీతికి పాల్పడితే చర్యలు ఉంటాయని, ఈ విషయాన్ని ఆ నాయకులకు కూడా తెలిపానన్నారు. అనంతరం జూన్ 4వ తేదిన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే యోగా డేను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రనజలకు అవగాహన కల్పించే విధంగా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్కుమార్, నియోజకవర్గంలోని డివిజన్స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్**



చౌకధాన్యపు డిపోను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్



కార్డుదారులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, మే 22 ప్రభాతవార్త

జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా కూడా లోపదోషాలు లేకుండా అమలుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని సాయినగర్ 2వ క్రాస్ లో వున్న 134వ చౌకధాన్యపు డిపోని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీరో క్రాస్, 1వ క్రాస్, 2వ క్రాస్లో వున్న కార్డుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పలు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా షేక్ అర్షియ, అరుణమ్మ, తదితర లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి బియ్యం తీసుకున్నారా, పంచదార తీసుకున్నారా, యూపీఐ పేమెంట్ తీసుకుంటారా, బియ్యం నాణ్యతగా వున్నాయా, డబ్బు ఏమైనా ఇచ్చారా, మీ డీలర్ ఎవరు, వారి పేరు ఏంటి, ఏ సమయానికి ఎండియు ఆపరేటర్లు వస్తారు, ఎప్పటి నుండి ఎప్పటి వరకు అందుబాటులో వుంటారు, ప్రభుత్వ నుండి వచ్చే బియ్యం, పంచదార, గోధుమపిండి నాణ్యతగా ఉన్నాయా, బియ్యంతో అన్నం వండుతారా, డీలర్ పట్ల ఏమైనా ఫిర్యాదులు వున్నాయా, తదితర వివరాలను వారి నుంచి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిజిఎస్ ద్వారా తీసుకునే ఫీడ్ బ్యాక్లో అనంతపురం అర్బన్ మండలంలో ఎక్కువ మంది కార్డుదారులు బియ్యం యొక్క నాణ్యత బాలేదని చెప్పడం వల్ల దానిని అనలైజ్ చేసి ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడం జరిగింద˘న్నారు. రాబోయే రోజుల్లో జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లు అందరూ కూడా ఎఫ్పి షాప్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ల పనితీరు, వారిపైన ఉన్న ఫీడ్బ్యాక్ బట్టి ర్యాండంగా ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, విఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు అప్సర అవార్డ్స్, 20 సంవత్సరాల వేడుక..

**- ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు !**




ఇమేజ్

అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో

ఇరవై సంవత్సరాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతిష్ఠాత్మక జీ తెలుగు అప్సర అవార్డులను ప్రదానం చేసింది. వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ శనివారం సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. డ్రామా జూని యర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు.

జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూ డితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్స్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకు న్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్లతో అలంకరించిన చీరను బహుమ తిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. మంచు లక్ష్మితన డాన్స్తో అలరించగా, కోర్ట్ సినిమా ఫేమ్ శ్రీదేవి తన తల్లి గురించి పంచుకున్న విషయాలు అందరినీ కంటతడి పెట్టించాయి. రవి, సుధీర్ కలిసి డైరెక్టర్ సుకుమార్ను పలు సరదా ప్రశ్నల తో ఆటపట్టి ంచారు. వ్యాపారంలో విజయవంతంగా రాణిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తు న్న మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ ప్రతిష్టాత్మక మహిళా మార్గదర్శి అవార్డు అందుకున్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తన తండ్రి చిత్రాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సమంత 15 ఏళ్ల సినీ ప్రయాణాన్ని అద్భుతమైన ప్రద ర్శన, కేక్ కట్టింగ్తో ఈ వేదికపై ఘనంగా జరుపుకున్నారు. 114 ఏళ్ల పద్మశ్రీ తిమ్మక్క ఎనభై సంవత్సరాల్లో 8000 చెట్లు నాటినందు కుగానూ ఈ వేదికపై సన్మానించారు. మోనికా రెబా, హెబా పటేల్, శ్రీదేవి, రోషన్ నృత్య ప్రదర్శనలు అలరిం చాయి. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్న పూర్ణ, స్వప్న దత్, ప్రియా ంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతిలు పాల్గొని సందడి చేశారు.

## ఉపాధ్యాయ బదిలీల్లో సమస్యను పరిష్కరించాలి



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 22 ప్రభాతవార్త

ఉపాధ్యాయ బదిలీల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారము జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..జిల్లాలోని చాలా మండలాలలో ఇప్పటివరకు ఏ స్కూల్లో ఏ ఉపాధ్యాయుడు సర్ ప్లస్ అయ్యారు అన్న సరైన సమాచారం లేదని, ఎవరు బదిలీ కింద అప్లై చేయాలి అన్న క్లారిటీ లేదన్నారు. కావున జిల్లాలోని సర్ప్లస్ ఉపాధ్యాయుల జాబితాను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇప్పటికే బదిలీల ప్రక్రియ ప్రారంభమైనది, కావున జిల్లాలోని అన్ని సబ్జెక్టులకు, ఎస్జిటిలకు సంబంధించిన ఫైనల్ వేకెన్సీ, ఫైనల్ ప్రమోషన్ సీనియార్టీ లిస్టు త్వరగతిన విడుదల చేయాలన్నారు. డీఈఓ పూల్లో ఉన్న ఎల్పీలు, పీఈటీలు ట్రాన్స్ ఫర్కు అప్లై చేయాలా? అన్న క్లారిటీ లేదని, దీనిపైన స్పష్టత ఇవ్వాలన్నారు. డీఈఓ ఆఫీస్ నుండి విడుదల చేసే సమాచారం సరైన రీతిలో సర్క్యులేట్ కావడం లేదని, ఆ సమాచారం నిజమా? అబద్ధమా? అని ఆఫీస్ వారితో ప్రత్యేకంగా క్లారిఫికేషన్ తీసుకోవా ల్సి వస్తున్నదని, కావున డీఈఓ కార్యాలయం నుండి వెలువడే సమాచారం ఏదైనా మొదటగా ఆఫీస్ వారు క్రియేట్ చేసిన యూనియన్ గ్రూపులో పోస్ట్ చేస్తే ఖచ్చితమైన సమాచారంగా భావించి ఇతర ఉపాధ్యాయ గ్రూపులోకి సర్కు లేట్ చేస్తామన్నారు. ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న మొదల గు సమస్యలకు, సందేహాలకు తగిన క్లారిఫికేషన్ సర్క్యులర్ రూపంలో ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బ య్య, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, అదనపు ప్రధాన కార్యదర్శి ఆం జనేయులు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ బాషా,సా యి నాథ్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్లు ఫక్రుద్దీన్, మలీ నాథ్, నగర శాఖ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి

**- వరాంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్సవం**



సీతారాముల కళ్యాణోత్సవాన్ని జరుపుతున్న దృశ్యం



.వరాంజనేయస్వామిని దర్శించుకున్న టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్.

పామిడి, మే 22 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం, వరాంజనేయస్వామి, గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో గురువారం శ్రీ హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయాదేవాల యాల్లో ఆర్చకులు శ్రీ ఆంజనేయస్వాము వారిని ప్రత్యేకంగా అలం కరించి పూజలు చేపట్టారు. వేకువజాము నుండే భక్తులు దేవాలయాలకు చేరుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేపడుతూ తమ తమ మొక్కుబడులను సమర్పించుకుని తీర్థప్రసాదాను స్వీకరిస్తూ స్వాముల వారి కృపకు పాత్రులవ్వగా అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఆనంతరం స్వాముల వారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. ఇదిలావుండగా వరాంజనేయస్వామి దేవాలయం నందు ఇల్లూరు చితంబరయ్య కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో సీతా రాముల కళ్యాణోత్స వం అర్చకుల వేదమంత్రాల మధ్య కన్నుల పండువగా సాగింది. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, ఆలయ కమి టీ గౌరవా ధ్యక్షులు బొల్లు శ్రీనివాసరెడ్డి వరాంజ నేయస్వామి దేవాలయానికి చేరు కుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.